---

## అదె శ్రీవేంకటపతి అలమేలు మంగయును

ప: అదె శ్రీవేంకటపతి అలమేలు మంగయును కదిసివున్నారు తమకమున బెండ్లికిని

చ: బాసికములు గట్టరో పైపై దంపతులకు శేసపాలందియ్యరో చేతులకును

సూసకాల పేరంటాండ్లు సోబాన బాడరో మోసపోక యిట్టే ముహూర్తమడుగరో

చ: గక్కనను మంగళాష్టకములు చదువురో తక్కక జేగట వేసి తప్పకుండాను

నిక్కినిక్కి చూచేరదే నెరి దెర దియ్యరో వొక్కటైరి కొంగుముళ్ళు వొనరగ వేయరో

చ: కంకణదారములను కట్టరో యిద్దరికిని సుంకుల బెండ్లిపీట గూచుండబెట్టరో

లంకె శ్రీ వేంకటేశు నలమేల్మంగను దీవించి అంకెల బానుపుమీద నమరించరో

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla